నేలకొరిగిన వరిచేలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో గురువారం ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. ఉరుములు, మెరుపు లు, ఈదురు గాలులతో ఆగకుండా కురవడంతో రైతులు, రైతు కూలీలు, వ్యాపారులకు, వ్యవసాయ పనులు, వ్యాపారాలు లేక ఇళ్ళకే పరిమితమ య్యారు. వర్షం ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో కోత కొచ్చిన వరి పంట నేల కొరిగింది. మరో రెండు రోజులు వర్షం ప్రభావం ఉంటుందనే వాతావరణ హెచ్చరికలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం కొనసాగితే రైతులకు భారీగా నష్టం వాటిల్లే అవకాశాలు లేకపోలేదని వ్యవసాయ శాఖ ఎఒ బి.రాజారావు అన్నారు.

బెల్టు తీసేదెవరు..?

- విచ్చల విడిగా మద్యం అమ్మకాలు
- నకిలీ మద్యంతో గుబులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం, బెల్ట్ షాపు నిర్వహణకు సహకరించిన మద్యం షాపునకు అనుమతులు రద్దు చేయటంతో పాటు, నకిలీ మద్యం విక్రయించే వారిపై పీడి యాక్ట్ కేసులు నమోదు చేయిస్తామంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన విషయం విధితమే. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడికక్కడే బెల్టు షాపులు దర్శనమిస్తున్నాయి. కొందరు మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి దందా కొనసాగిస్తున్నారు. పల్లె, పట్టణ ప్రాంతాలు అనే తేడా లేకుండా బెల్టు షాపులు నిర్వహిస్తూ మందుబాబుల జేబులను గుల్ల చేస్తున్నారు. గ్రామాల్లో బెల్టు దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొన్నిచోట్ల పోటాపోటీగా ఆ షాపులను ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రాలతో పాటు ప్రధాన గ్రామాల్లో ఎక్కడికక్కడే బెల్ట్ షాపులు కనిపిస్తున్నాయి. సిండికేట్‌లు ఒక్కో బాటిల్‌పై రూ.ఐదు నుంచి రూ.పది అదనంగా ఇచ్చి మద్యం కొనుగోలు చేసుకుంటున్నారు. గ్రామాల్లో ఒక బాటిల్‌పై అదనంగా రూ.20 నుంచి రూ.30 పెంచి అమ్మకాలు చేపడుతున్నారు. కొన్నిసార్లు డిమాండ్‌ను బట్టి రూ.50 అదనంగా వసూలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతుంది. బెల్ట్ నిర్వాహకులు లైసెన్స్ దుకాణాల్లో మద్యం సీసాలను కొనుగోలు చేసి ద్విచక్ర వాహనాలపై గ్రామీణ ప్రాంతాలకు తీసుకొని వచ్చి విక్రయాలు చేపడుతున్నారు. కొన్ని గ్రామాల్లో రెండు నుంచి మూడు వరకు మద్యం బెల్టు దుకాణాలు ఉన్నాయి. వీటికోసం బహిరంగ వేలంపాటలు కూడా జరుగుతున్నాయి. మొదట్లో కాస్త హడావుడి చేసిన ఎక్సైజ్ యంత్రాంగం క్రమంగా పట్టించుకోవడం మానేసింది. ప్రభుత్వం మద్యం వ్యాపారులకు టార్గెట్‌లు విధించడం, అవసరం లేకున్నా పర్మిట్ రూమ్‌లను బలవంతంగా ఏర్పాటు చేయిస్తుండడంతో ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్లు సర్దుకుపోతున్నారు. దీంతో పాత వాటికి తోడుగా కొత్తగా ఎక్కడికక్కడ పుట్టగొడుగుల్లా బెల్టు దుకాణాలు పుట్టుకొస్తున్నాయి. వైన్ షాపుల యజమానులు అమ్మకాలు పెంచుకోడానికి ప్రత్యేక ఏర్పాట్లతో బెల్టుషాపులకు డోర్ డెలవరీ కూడా చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా 125 మద్యం దుకాణాలు అబ్కారీ శాఖ అనుమతులు ఇచ్చింది. ప్రస్తుతం ఆ శాఖలోని కొందరు అధికారులే అడ్డగోలు వ్యవహారానికి దిగారు. ఒక్కో దుకాణానికి ఒక్కో ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఒక్కో మద్యం దుకాణదారు ప్రతి నెలా రూ.10 వేలు ఎక్సైజ్ శాఖకు కప్పం కడుతున్నట్లు సమాచారం. వాటి పరిధిలోని బెల్టు షాపులకు సైతం ధరను నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఒక్కో దుకాణానికి రూ.3 వేల చొప్పున ప్రతి నెలా చెల్లించాలని కొందరు చెబుతున్నారు. దీనికోసం ప్రత్యేకంగా ఆయా ఎక్సైజ్ శాఖ సర్కిల్ పరిధిలో వసూళ్లకు సిబ్బంది రంగంలోకి దిగి వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికారులకు సైతం వాటాలు చెల్లంచాలనటం కొసమెరుపు. ఇంత జరుగుతున్నా ఆ శాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవటం విమర్శలకు దారి తీస్తోంది. మమూళ్ల దండుకుని చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారా..? అన్న ప్రశ్న తలెత్తుతోంది. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా కొన్ని బడ్డీకొట్లు, పాన్‌షాపులు, వద్ద యథేచ్ఛగా మద్యం లభిస్తోంది. మరోవైపు రాష్ట్రంలో కొన్నిచోట్ల నకిలీ మద్యం బాగోతాలు బయటపడడం మందుబాబుల్లో గుబులు పుట్టిస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన సురక్ష యాప్ నేతి బీర చందంగా మారింది. అత్యధిక మందికి ఈ యాప్ గురించే తెలియదని చెబుతున్నారు. మరోవైపు ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు కూడా నకిలీ గుర్తింపునకు చర్యలు చేపడుతున్నామని జిల్లాలో ఎక్కడా నకిలీ ఛాయలు లేవంటూ తేల్చిచెబుతున్నారు. అయితే బెల్ట్‌షాపుల నియంత్రణ మేడిపండు చందంగా మారిందని తేటతెల్లమవుతోంది.

ఈ నెల 16 నుంచి 22వరకూ నమోదైన కేసులు : 555
కేసులు నమోదైన నిందితుల సంఖ్య : 556
ఐఎంఎల్ బాటిల్స్ మద్యం : 1869.46 లీటర్లు
బీర్లు : 110 లీటర్లు
సీజ్ చేసిన వాహనాలు: 6

బెల్ట్ షాపులపై కఠిన చర్యలు

బెల్ట్ షాపుల నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటున్నాము. పట్టణాలు, గ్రామాలలోనూ ప్రతి ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలో సిబ్బంది ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నాము. కేసులు నమోదు చేయటంతో పాటు వాహనాలు, లిక్కర్‌ను సీజ్ చేస్తున్నాము. బెల్ట్ షాపుల నిర్వహకులపై 14405 టోల్ ఫ్రీ నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము.

-పి.నాగ రాహుల్ ఎఇఎస్

బాధ్యతలు స్వీకరిస్తున్న విసి డిఎం.రత్నం

తెలుగు విశ్వ విద్యాలయం విసిగా మునిరత్నం నాయుడు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా డి.మునిరత్నం నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, సాహిత్యవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విసి నాయుడు మాట్లాడారు. తెలుగు భాష పరిరక్షణ, అభివృద్ధి కోసం అంకిత భావంతో పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా తనకు ఎంతో ప్రేరణనిచ్చిన ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు పునరంకితమవ్వడం తమ అదృష్ట మన్నారు. ఈ విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ మానస పుత్రిక అన్నారు. మొదటి ఉపకులపతి ఆచార్య దోణప్ప గారి శతజయంతి ఉత్సవాలు ఈ ఏడాది నిర్వహిస్తు న్నామన్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం పరిధిలో 22 విభాగాలు ఉన్నాయన్నారు. అందులో భాషా పీఠం, చరిత్ర-సంస్కృతి పీఠం ముఖ్యమైన వన్నారు. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం కేంద్రంలో తెలుగు ఎంఎ, శ్రీశైలంలో సంస్కృతి, చరిత్ర విభాగాల్లో ఎంఎ, పిహెచ్‌డి, కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రంలో నృత్యానికి సంబంధించిన సర్టిఫికెట్, డిప్లమో కోర్సులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది నియామకాలు పూర్తి చేసుకుని 2026 జనవరి నాటికి పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభించేం దుకు సిద్ధమవుతున్నామన్నారు.

ఎంఎల్‌ఎ గోరంట్ల మాట్లాడుతూ మాతృభాషలో విద్యా బోధన చేయాలనే దఢమైన సంకల్పమే ఎన్‌టిఆర్ ఆశయమన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఆక్రమణలో ఉన్న భూములకు పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. యూనివర్శిటీ అభివద్ధి కోసం తన పరిధిలో రూ.30 లక్షల నిధులు సమీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ప్రాంగణం పీఠాధిపతి డాక్టర్ ముసుగు శ్రీనివాస్ రావు, పారిస్ తెలుగుపై పరిశోధన చేసిన డేనియల్ నెజర్స్, ఒఎస్‌డి డాక్టర్ వి.నిరీక్షణబాబు,కవి డాక్టర్ బిక్కి కృష్ణ, ప్రముఖ కూచిపూడి గురువులు దుర్గాప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అత్యాచార ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

సంక్షేమ హాస్టల్ విద్యార్థినిపై అత్యాచారం ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ జ్యోతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గణేష్ చౌక్‌లో ఉన్న వసతి గృహాన్ని ఆమె గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధితురాలు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతుందన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. బాలికలకు, మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో చదివే బాలికలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సంక్షేమ హాస్టళ్లకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు కార్తీక్, రాజా ఉన్నారు.

ఐదేళ్లలో రూ.7 కోట్లతో అభివృద్ధి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ఐదేళ్ల పాలనలో గ్రామంలో రూ.7కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశానని చివటం సర్పంచ్ ఈడుపుగంటి సత్యనారాయణ తెలిపారు. గ్రామ ప్రజలు కోరకుం డానే వారి మౌలిక అవసరాలు తీర్చానన్నారు. గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శివాలయం స్థానంలో కొత్త ఆలయాన్ని పున్ణనిర్మించడంతో పాటూ పలువురి సహకారంతో అనుబంధంగా వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి, సూర్యుడు, వినాయకుడు, పార్వతీ పరమేశ్వర ఆలయాల నిర్మాణం నిర్విఘ్నంగా నెరవేర్చినట్లు తెలిపారు. పంచాయతీ జనరల్ నిధులు, ఆర్థిక సంఘం నిధులు, ఎంజిఎన్ ఆర్‌ఇజిఎస్, స్పెషల్ ఫండ్స్‌తో గ్రామంలో సిసి రోడ్లు, రెండు ఒహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణం, గ్రామంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. గ్రామంలో ప్రధాన రహదారిని బైపాస్ రోడ్డు వరకు సిసి రోడ్డుగా మార్చే పనులకు శంకుస్థాపన చేవామన్నారు. త్వరలోనే ఈ పనులను ప్రారంభిస్తామన్నారు. డ్రెయినేజీల నిర్మాణం, శ్మశానంలో రెండవ పొయ్యి, గమిని స్పిన్నింగ్ మిల్లు వద్ద పెద్ద డ్రెయినేజీ నిర్మాణం చేసి గ్రామంలో మురుగునీటి సమస్యకు పరిష్కారం చూపామన్నారు. త్వరలో తన పదవీకాలం పూర్తవుతుందని, ఈ సందర్భంగా తనకు సహకరించిన గ్రామ ప్రజలు, అధికారులు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

పారిశ్రామిక వాడల్లో పచ్చదనం పెంపుదల

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మొక్కను నాటుతున్న కలెక్టర్ కీర్తి చేకూరి

పారిశ్రామిక వాడల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ కీర్తి చేకూరి అన్నారు. గురువారం ధవళేశ్వరం ఇండస్ట్రియల్ ఏరియాలో ఎపిఐఐసి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీలలో జరగబోయే భాగస్వామ్య పారిశ్రామిక సదస్సు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక వాడల్లో ప్రభుత్వం స్వచ్ఛత, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టనుందని తెలిపారు. అక్టోబర్ 15 నుంచి నాలుగు వారాలపాటు పారిశ్రామిక వాడల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొదటి వారం పారిశుధ్య కార్యక్రమాలు, రెండవ వారం పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి పరిశ్రమ, పారిశ్రామిక వాడ పరిసరాల్లో పచ్చదనం పెంపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యే దిశలో సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేయాలని, స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రజలను కోరారు. 'పర్యావరణ కాలుష్యం, శబ్ద కాలుష్యం వలన ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పరిశ్రమలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. పర్యావరణాన్ని కాపాడడం ద్వారా కార్మికుల ఆరోగ్య భద్రతను నిర్ధారించవచ్చు' అని అన్నారు. ఎపిఐఐసి జోనల్ మేనేజర్ బి.రమణారెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలలో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, విశాఖపట్నం సదస్సు నేపథ్యంలో ప్రచార కార్యక్రమాలు ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం ఎస్టేట్ అధ్యక్షులు మార్ని వాసుదేవ్, ఎపిఐఐసి డైరెక్టర్ మార్గాని సత్యనారాయణ, డిఐసి జనరల్ మేనేజర్ వానిధర్ రామన్, ఎపిఐఐసి డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.రాధామూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, అధికారులు సూర్యప్రకాష్, భాస్కర్, ప్రభాకర్, శ్రీహరి, పారిశ్రామిక వేత్త ఎ.శ్యామ్‌సుందర్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటి

అధికారులతో సమీక్షిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించినట్లు కమిషనర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. 2027 జూలైలో నిర్వహించే పుష్కరాలకు అధికార యంత్రాంగం ఇప్పటినుంచే అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చేపట్టవలసిన పనులు, అంచనా వ్యయంపై ప్రణాళికలను సిద్ధం చేయాలని అన్ని విభాగాల హెచ్‌ఒడిలను ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు అనుగుణంగా ఘాట్ల విస్తరణ, రహదారుల విస్తరణ, జంక్షన్ల అభివృద్ధి, పార్కింగ్ సహా అన్ని వసతుల కల్పన కోసం నివేదికలను రూపొందించాలని అన్నారు. దీర్ఘకాలిక, మధ్య, స్వల్పకాలిక పనులను విడివిడిగా గుర్తించాలన్నారు. మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలతో మాట్లాడాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, ఇన్‌ఛార్జ్ ఎస్ఇ రీటా, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, మేనేజర్ ఎండి అబ్దుల్‌మాలిక్, ఇఇ మదర్షా అలీ, మాధవి, ఇన్‌ఛార్జ్ సిఎసి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

తపాలా సేవలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గోకవరం

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ సిబ్బంది

తపాల శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ జరిగింది. గురువారం గోకవరంలో తపాల శాఖ ద్వారా అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు, చిన్న మొత్తాల పొదుపు, సంక్షేమ పథకాలపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.తాతునాయుడు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పోస్టల్ జీవిత బీమా, చిన్న మొత్తాల పొదుపు పథకాలు, సుకన్య సమృద్ధ, ఆర్‌డి, ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టు మాస్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు

ఉపాధి పనుల గుర్తింపుపై గ్రామసభ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ములకల్లంకలో ఉపాధి హామీ చట్టంలో చేపట్టే పనులపై గుర్తింపుపై గ్రామసభ జరిగింది. గురువారం ఎపిఒ బివి. సత్యవతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో 5 పంట కాలువలు, 3 సోక్ పిట్లు, 5 కంపోస్ట్ పిట్లు, 2 మట్టి రోడ్డు నిర్మాణాలు, 2 రోడ్డు కిరువైపులా మొక్కలు పెంచే పనులు గుర్తించారు. అలాగే జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇ-కెవైసి వెరిఫికేషన్ చేయించుకోవాలని ఎపిఒ సత్యవతి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలిన గోవిందరాజులు, సచివాలయ కార్యదర్శి గెడ్డం మమత, టెక్నికల్ అసిస్టెంట్ వీరబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్త కుటుంబానికి సాయం చేస్తున్న అభిరామ్

టిడిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని వంగల పూడి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బాజింకి భద్రరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని, ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. అనంతరం వంగలపూడి సర్పంచ్ కొంచ అన్నపూర్ణ, చంద్రభాస్కరరావు దంపతులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు గద్దె సురేష్, నీరుకొండ వెంకటేశ్వరరావు, సిరికి గౌరీశంకర్, వాకలపూడి రామకృష్ణ, నీరుకొండ శ్రీనివాస్ చౌదరి, దుద్దిపూడి సత్యనారాయణ, సూరెడ్డి సర్వేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కూటమి పాలనతోనే సాధ్యం

ప్రజాశక్తి - తాళ్లపూడి

డ్రయిన్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ

గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనతోనే సాధ్యమని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని తాడిపూడి గ్రామంలో రూ.15 లక్షల జడ్‌పి నిధులతో నిర్మించనున్న డ్రెయిన్ నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా అన్ని గ్రామాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - గోపాలపురం

ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకంలో సొంత స్థలం ఉన్న వారు గృహాన్ని నిర్మించుకునేందుకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు హౌసింగ్ ఎఇ కె.రాజేష్ తెలిపారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 గడువులోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు ఆధార్, రేషన్ కార్డ్, జాబ్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ సంబంధిత గ్రామ సచివాలయంలో ఉన్న ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు అందించాలని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - దేవరపల్లి

మండలంలోని గౌరీపట్నం విద్యుత్ సబ్ స్టేషన్ పరధిలోని దుద్దుకూరులో ఆర్‌డిఎస్‌ఎస్ పనుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 3:30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎపిఇపిడిసిఎల్ ఇఇ ఎన్.నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. కావున గ్రామస్తులు సహకరించాలని కోరారు.

పలు కుటుంబాలకు మంత్రి దుర్గేష్ పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను మంత్రి కందుల దుర్గేష్ గురువారం పరామర్శించారు. మోర్తలో కొప్పుల పూజిత, కొనకళ్ళ శ్రీను, పాలంగిలో కేతా కనకదుర్గ, కె.సావరంలో కాకర్ల రవిచంద్ర, సిహెచ్.నారాయణమ్మ, చివటంలో పిప్పిరిశెట్టి మణికంఠల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి గ్రైండర్ బహూకరణ

ప్రజాశక్తి - కడియం

స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయానికి గ్రామానికి చెందిన నర్సరీ రైతు కందుకూరు సత్యనారాయణ రూ.14 వేల రూపాయల విలువచేసే గ్రైండర్‌ను గురువారం బహూకరించారు. భక్తులు, గ్రామస్తుల సహకారంతో ప్రతి గురువారం ఆలయం వద్ద సుమారు వందమంది భక్తులకు ఉచిత అన్నదానం ఉంటుందని, ఈ కార్యక్రమ నిర్వహణకు గ్రైండర్ ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆలయ పూజారి వేదాంతం నాని, కమిటీ సభ్యులు ఎం.దొరబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, టి.బ్రహ్మం పాల్గొన్నారు.

నర్సరీల అభివృద్ధికి కృషి : కందుల

ప్రజాశక్తి - కడియం



మంత్రితో మాట్లాడుతున్న పుల్లా వీరవెంకట్రావు

పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే వాడవాడలా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం మండలంలోని కడియపులంక గ్రామంలో ఒక ప్రయివేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రిని సత్యదేవ నర్సరీ అధినేత పుల్లా వీరవెంకట్రావు కలిసి నర్సరీ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఎగుమతులు లేక నర్సరీ రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు ఎగుమతులు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. దీనికి మంత్రి దుర్గేష్ స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా కడియపులంక నర్సరీ రంగానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, అటువంటి నర్సరీ రంగానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, నర్సరీ రంగం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన చిట్యాల శివారులో గురువారం చోటు చేసుకుంది. చిట్యాలకు చెందిన కట్ట మణికంఠ, ఎస్‌కె.రసూల్ అన్నదేవరపేట నుంచి స్కూటీపై చిట్యాల వైపు వస్తున్నారు. అన్నదేవరపేటకు చెందిన బొర్రా రామకృష్ణ చిట్యాల నుంచి అన్నదేవరపేటకు పొలం పనులు ముగించుకుని బైకుపై వెళ్తున్నారు. వీరు చిట్యాల శివారుకు వచ్చేసరికి ఎదురెదురుగా వేగంగా ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వారిని 108 వాహనంలో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకెళ్లారు.

ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి - రావులపాలెం

ఆర్‌టిసి బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి చెందినట్టు ఎస్ఐ జి.చంటి తెలిపారు. పోలీసులు వివరాలు ప్రకారం.. గురువారం ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామానికి చెందిన అడపా కోటమ్మ (61) పని నిమిత్తం ర్యాలి నుంచి రావులపాలెం వచ్చింది. తిరిగి ఆమె పనిముగించుకుని తన ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ వస్తుండగా తణుకు వైపు నుంచి రావులపాలెం బస్టాండ్ వద్దకు వస్తున్న భీమవరం డిపోకు చెందిన బస్సును ఢీ కొంది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో ఆమెను 108 అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో చనిపోయింది. మృతురాలి మనవడు ఉండవల్లి దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బాణ సంచా కేసులో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

అక్రమంగా బాణసంచాను నిల్వ చేసిన కేసులో పరారీలో ఉన్న వ్యక్తిని ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. ఈనెల 17న చాగల్లు శివారు చిక్కాల రోడ్డులో ఎటువంటి అనుమతి లేకుండా బాణాసంచాను నిల్వ చేసినట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేశారు. నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఐదుగురి నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు పండూరి అన్నవరం పరారయ్యాడు. ఈనేపథ్యంలో గురువారం అన్నవరంను అరెస్టు చేసి ఎజెఎఫ్‌సిఎం కోర్టులో హాజరుపర్చగా నిందితునికి న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు.

కత్తి తలపై పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నల్లజర్ల

మండలంలోని దూబచర్లలో పామాయిల్ గెలలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కత్తి జారీ తలపై పడి ఒక వ్యక్తి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని జగన్నాథపురం గ్రామానికి చెందిన సునీల్ పామాయిల్ గెలలు కోసేందుకు గురువారం కూలి పనికి వెళ్లాడు. గెలలు కోస్తుండగా ప్రమాదశాత్తు కత్తి జారీ సునీల్ తలపై పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కోటనందూరు

కెఎ.అగ్రహారం సమీపంలో బైక్ అదుపుతప్పి ఎస్‌ఎస్.వెంకటనగరం గ్రామానికి చెందిన రేగడి దేవుడు (33) మృతి చెందినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. ఎస్‌ఎస్.వెంకటనగరం నుంచి కోటనందూరు మరొకరితో కలిసి బైకుపై వెళ్లాడు. తిరిగి వస్తుండగా రోడ్డుపై బైక్ స్కిడ్ అవ్వడంతో బైక్ అదుపుతప్పి పడడంతో ఇద్దరికీ గాయాలయ్యాయి . స్థానికులు 108లో గాయపడిన వారిని తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు. దేవుడికి బలమైన గాయం కావడంతో అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్మించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

గుర్తు తెలీని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

నగరంలోని గోదావరి నది ఒడ్డున చింతాలమ్మ ఘాట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు త్రీటౌన్ పోలీసులు తెలిపారు. మృతిని వయస్సు సుమారు 50 నుంచి 55 సంవత్సరాలు ఉంటుందని, నల్లటి చారలు, నల్ల రంగు భట్టలు ధరించి ఉన్నాడని తెలిపారు. ఏదైన పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదయితే వివరాలు తెలపాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్లను కోరారు. సమాచారం ఏదైనా ఉంటే త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు గాని, సెల్ నెంబర్లు 9440796532, 9490345517 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పెదపూడి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌పి

ప్రజాశక్తి-పెదపూడి

సమాజంలో బాలికలు మహిళలపై జరుగుతున్న అత్యాచార నేరాల నివారణకు పోలీసులు ప్రత్యేక ప్రణాళికతో కృషి చేయాలని ఎస్‌సి జి.బింధు మాధవ్ ఆదేశించారు. పెదపూడి పోలీస్ స్టేషన్‌ను ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆయన ముందుగా పలు రికార్డులను పరిశీలించారు. మండలంలో శాంతి భద్రతలు, ఏడాదిలో నేరాలు సంఖ్య, గంజాయి కేసుల నమోదుపై సమీక్షించారు. ఎస్ఐ ఎస్.తులసిరామ్, సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ చైతన్య కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వరరావు పుట్టినరోజు

ప్రజాశక్తి-గండేపల్లి

రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం అధ్యక్షుడు మండవల్లి వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు స్థానిక వెంకటేశ్వర రైస్ మిల్ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిఎస్ఎల్ ఆసుపత్రి నుంచి వైద్య సిబ్బంది రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరరావుకు తీగల రాజు, పి.రఘునాథరాజు, షేక్ దావూద్ ఇబ్రహీం, టిడిపి మండల అధ్యక్షులు పోతుల మోహనరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, శుభాకాంక్షలు తెలిపారు.

'కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసిపి'

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ వైసిపేనని, అది వారి వారసత్వ సంపద అని ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ విమర్శించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ మద్యం అంశంలో వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా బుక్కయినా ఇంకా కూటమిపై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ పాలనలో నాసిరకం మద్యం అమ్మకాలు జరపడం వల్ల తాగిన వారిలో ఎంతమంది లివర్ దెబ్బతిని ఆసుపత్రుల పాలయ్యారో రికార్డులు చెబుతున్నాయని అన్నారు. జగన్ జమానాలో ఆనాడు జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది ప్రాణాలు కోల్పోయారని, అక్కడికి పరిశీలనకు వెళ్ళిన ప్రతిపక్ష ఎంఎల్‌ఎలను రానివ్వకుండా ఎంత ఇబ్బంది పెట్టారో అందరికీ తెలుసని ఆయన గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం కల్తీ మద్యంపై స్పెషల్ టాస్క్ ఫోర్స్ వేయడంతో వైసిపి నేతల గుండెల్లో దడ మొదలైందని అన్నారు. వారు చేసిన తప్పులు, పాపాలకు మొన్నటి ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించి 11 సీట్లకు పరిమితంచేసి ఇంట్లో కూర్చోబెట్టినా ఇంకా వైసిపి నాయకులు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. వైసిపి రాజకీయాలు చండాలంగా తయారయ్యాయని, ఆ పార్టీ నేతల్లో రాజకీయ వ్యభిచారం పెరిగిపోయిందని విమర్శించారు. మాజీ ఎంపి, వైసిపి నగర అధ్యక్షుడు మార్గాని భరత్ రాజకీయ వ్యభిచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గత టిడిపి పాలనలో బిసి కార్పొరేషన్ ఛైర్మన్‌గా చేసిన పాలిక శ్రీను 2019 ఎన్నికల్లో టిడిపి ఓడిపోగానే వైసిపిలో భరత్ పక్కన చేరి చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌ను తిట్టారని, వైసిపి అధికారం కోల్పోగానే ప్రస్తుతం టిడిపిలో చేరడానికి తమ ఇళ్ళ చుట్టూ తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అలాగే భరత్ పక్కన ఉండి పదవులు పొందిన పుణ్యదంపతులు ప్రస్తుతం కూటమి పార్టీల్లో చేరడానికి తిరుగుతున్నారని విమర్శించారు. ఎందరో వైసిపి నేతలు కూటమి పార్టీల్లో చేరడానికి పొర్లుదండాలు పెడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కూటమి పార్టీల నాయకులు అనుశ్రీ సత్యనారాయణ, పిక్కి నాగేంద్ర, వై.శ్రీను, అడబాల రామకృష్ణారావు, అక్కిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

యథావిధిగా ఎన్‌టిఆర్ వైద్య సేవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో ఆరోగ్య శ్రీ వైద్య సేవలను యథావిధిగా కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని జిల్లా కో-ఆర్డినేటర్ పి.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య సిబ్బంది అసోసియేషన్ పిలుపు మేరకు వైద్య సేవల నిలుపుదల సమ్మె కొనసాగుతున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతగా రూ.250 కోట్లను విడుదల చేసిందన్నారు. రాష్ట్ర స్థాయి, జిల్లా అధికారులు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, అలాగే రాజమహేంద్రవరంలోని జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ అండ్ జనరల్ హాస్పిటల్, జిఎస్ఎల్ కేన్సర్ హాస్పిటల్స్‌లో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవలు యథాతదంగా కొనసాగుతున్నా యన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవల ద్వారా రోగులను ఆరోగ్యశ్రీ సేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రులకు తరలించే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం వైద్యమిత్రలు, టీమ్ లీడర్లను సంప్రదించాలన్నారు. ఉచిత వైద్య సేవలకు సంబంధించి ఏవైనా సమస్యలు లేదా సాయం కోసం 9281068129, 9281068159 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఇసుక లారీల అడ్డగింత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ఐఎల్‌టిడిసెంటర్ వద్ద రైతు బజార్ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీలను వైసిపి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ గురువారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 యూనిట్ల సామర్థ్యం గల లారీల్లో 45 యూనిట్ల వరకు ఇసుకను లోడ్ చేసి తరలిస్తున్నారన్నారు. దీని వల్ల రోడ్డుపై ఇసుక పడుతుందన్నారు. ఫలితంగా వాహనదారులు జారి పడి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలను సైతం కోల్పోయిన ఘటనలు ఉన్నాయన్నారు. అయినప్పటికీ పాలకులు, అధికారులు స్పందించట్లేదన్నారు. ఈ సందర్భంగా యన ఎస్‌పి డి.నరసింహకిషోర్, ఆర్‌టిఒ సురేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ అక్రమ రవాణాపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల భద్రత, చట్ట పరిరక్షణ కోసం ఇలాంటి అక్రమ చర్యలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - కొవ్వూరు

రక్తదాతతో మాట్లాడుతున్న డిఎస్‌పి దేవకుమార్

రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావాలని డిఎస్‌పి జి.దేవకుమార్ అన్నారు. పోలీస్ సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక సామాజిక ఆసుపత్రిలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ముగ్గురు ప్రాణాలను నిలబెట్టే అవకాశం ఏర్పడుతుందన్నారు. పట్టణ రూరల్ స్టేషన్ల సిబ్బందితోపాటు, పోలీస్ అధికారులు, స్థానిక యువకులు 50 మంది రక్తదానం చేశారు. కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంకు రక్తాన్ని అందజేశారు. పట్టణ సిఐ పి.విశ్వం, ఎస్ఐ జి.శ్రీనివాసరావు, ట్రైనీ ఎస్ఐ బెల్లంకొండ జయరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం గద్దె దిగాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

ధర్నా చేస్తున్న వైసిపి శ్రేణులు

మహిళలకు, బాలికలకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని మాజీ ఎంపి భరత్ డిమాండ్ చేశారు. మైనర్ బాలికపై జరిగిన అత్యాచార సంఘటనను నిరసిస్తూ గురువారం బి.సి. హాస్టల్ వద్ద వైసిపి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రోజు రోజుకి మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని, వెంటనే ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇవిఎం ఎంఎల్ఎకు 24 గంటలు మద్యం వ్యాపారం తప్పా ఏమి కనిపించడం లేదని, నగరంలో శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ఆర్ అండ్ బి రోడ్డు

ప్రజాశక్తి - గోపాలపురం

రహదారిలో చెరువును తలపిస్తున్న గోతులు

గోపాలపురం నుంచి యాదవోలుకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు భారీ గుంతలతో ప్రమాదకరంగా మారింది. యాదవోలు, ఎర్నగూడెం, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, ద్వారకాతిరుమల వంటి ప్రాంతాలకు ఇదే రహదారి. స్థానిక ఉప్పరగూడెంలో ఆర్ అండ్ బి రోడ్డు వెంబడి ఇరువైపుల డ్రెయినేజీ లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో రోడ్డు ధ్వంసం కావడంతో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. అలాగే గోపాలపురం-వాదాలకుంటకు మధ్యలో ఉన్న తాడిపూడి కాలువ వద్ద కల్వర్టు స్లాబు దిగిపోవడంతో భారీ గోతులు పడ్డాయి. రాత్రి సమయంలో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదే రోడ్డు మార్గంలో వాదాలకుంట చెరువు వద్ద, హై స్కూల్ సమీపంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్లల్లో నుంచి వస్తున్న మురుగునీరు ఈ రహదారిపైనే నిలిచిపోతుంది. గోపాలపురం నుంచి యాదవోలు వరకు రోడ్డుకు ఇరువైపులా తుప్పలు, పొదలు పెరిగిపోవడంతో ప్రమాదాలు భారిన పడుతున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గంలో ఉన్న గోతులను పూడ్చి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న తుప్పలో పొదలు తొలగించాలని, ఇళ్ల నుంచి విడుదలౌతున్న మురుగునీటి ప్రవాహానికి డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

26న రిటైర్డ్ ఉద్యోగుల వేడుకలు

ప్రజాశక్తి-కాకినాడ

ఈ నెల 26న కాకినాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని పెన్షన్ భవనంలో ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా బ్రాంచి గోల్డెన్ జూబ్లీ వేడుకలను నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు టిఎన్‌ఎస్‌ఎన్‌పి.శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు కె.పద్మనాభం తెలిపారు. గురువారం పింఛనుదారుల భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ వేడుకలకు జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు అధిక సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. డిసెంబర్ 15న పింఛనుదారుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి టి.నూకరాజు, సంఘం రాష్ట్ర కార్యదర్శి షేక్ ఇబ్రహీం, అసోసియేషన్ల ప్రెసిడెంట్లు ఎన్.వెంకట్రావు, సిహెచ్‌వి.సరోజిని, జిల్లా సంఘం కోశాధికారి వి.శేషగిరి, రాష్ట్ర కార్యదర్శి షాజిదా తదితరులు పాల్గొన్నారు.

శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రామచంద్ర

ఆర్ట్స్ కళాశాలలో బిఎఫ్‌ఎస్‌ఐ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరంసిటీ

ఆర్ట్స్ కళాశాలలఆర్ట్స్ కళాశాలల కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో కామర్స్ ఫ్యాకల్టీకి బిఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ మరియు ఇన్సూరెన్స్) శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ప్రిన్సిపల్ డాక్టర్ రామ చంద్ర, క్రిస్ప్ ప్రతినిధులు నగేష్‌బాబు, ప్రశాంత్, కామర్స్ హెచ్‌ఒడి డాక్టర్ పివివి.సత్యనారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ రమేష్‌కృష్ణ, ఫ్యాకల్టీ ట్రైనింగ్ అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ నుజ్జిల్ల శ్రీనివాస్, కె.సునీత, డిబి.శంకర్‌రెడ్డి, ఎంవై.నాయుడు తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు ఈ శిక్షణ జరుగుతుంది. బిఎఫ్‌ఎస్ఐ సెక్టార్‌లోని కామర్స్ ఫ్యాకల్టీ నైపుణ్యాలు, జ్ఞానాన్ని మెరుగుపరచడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ఈ కార్యక్రమం లక్ష్యం. క్రిస్ప్ మరియు కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుంచి 34 మంది హాజరయ్యారు.

సంక్షేమ శాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

మైనర్ బాలిక అత్యాచారం ఘటనపై సంక్షమ శాఖ అధికారిని సస్పెండ్ చెయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి టి.మధు డిమాండ్ చేసారు. ఈ సంఘటనను నిరసిస్తూ గురువరం సిపిఐ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఈ ఘటనపై ఇప్పటి వరకు సంక్షేమ శాఖ అధికారులు విచారణ చేపట్టకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి పి.లావణ్య, సిపిఐ నాయకులు కె.రాంబాబు, వి.కొండలరావు, రెడ్డి రమణ, అల్లం వెకటేశ్వరావు, సప్ప రమణ, పి.త్రిమూర్తులు, సేపేని రమణమ్మ, టి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ పై కప్పు నుంచి కిందపడుతున్న పెచ్చులు

శిథిలావస్థలో పోలీస్‌స్టేషన్

ప్రజాశక్తి - సీతానగరం

మండల పోలీస్‌స్టేషన్ భవనం శిథిలావస్థకు చేరుకుంది. గత రెండు, మూడు రోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో గురువారం ఉదయం పై కప్పు నుంచి పెచ్చులు ఊడి కిందపడ్డాయి. ఆ సమయంలో కింద ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలమైన భవనంలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది ఏ సమయంలో ఎక్కడ పెచ్చులూడి మీద పడతాయనే ఆందోళనతోనే విధులు నిర్వర్తిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి నూతన భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గోదావరిలో మునిగిన ఇసుక రవాణా పడవులు

నీట మునిగిన ఇసుక పడవలు

ప్రజాశక్తి - కొవ్వూరు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా చినుకులు పడుతూనే ఉన్నాయి. వీటికి తోడు గురువారం బలమైన ఈదురు గాలులు వేయడంతో గోదావరిలో అలలు ఎగిసిపడ్డాయి. దీంతో ఇసుక సేకరణకు వినియోగించే మూడు ఒడ్డుకు చేరిన పడవలు నీట మునిగాయి. ఈ ఘటనలో ఎవరికి ఏ విధమైన ప్రమాదం జరగలేదు. రోడ్డు కం రైల్వే వంతెన దిగువన, ఆర్చ్ వంతెన అండర్ పాసేజ్‌ల వద్ద నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

అక్టోబర్ 25న జాబ్ మేళా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

'వికాస' ఆధ్వర్యంలో ఈ నెల 25న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కీర్తి చేకూరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులకు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ వేతనం, అదనంగా ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సదుపాయాలు ఆయా సంస్థల నియమావళి ప్రకారం అందజేయబడతాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ అసలు సర్టిఫికెట్లతో పాటు జెరాక్స్ కాపీలు తీసుకొని శనివారం ఉదయం పది గంటలకు హాజరుకావాలని వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. లచ్చారావు సూచించారు.

జిల్లాలో సరాసరి 18.4 మిల్లీమీటర్ల వర్షపాతం

ప్రజాశక్తి - కొవ్వూరు

జిల్లాలో గడిచిన 24 గంటల్లో 18.3 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదయింది. గరిష్ఠంగా బిక్కవోలులో 57.2 అనపర్తిలో 36.8, రాజమహేంద్రవరం రూరల్‌లో 26.6, రాజమహేంద్రవరం అర్బన్ లో 24.8, రాజానగరంలో 20.4, నల్లజర్లలో 20.0, గోపాలపురంలో 19.2, రంగంపేట, తాళ్లపూడి మండలాల్లో 18.8మిల్లీమీటర్ల చొప్పున, పెరవలిలో 17.4, కోరుకొండలో 16.4, ఉండ్రాజవరంలో 15.4, చాగల్లులో 13.4, కడియంలో 10.4, సీతానగరంలో 10.2, నిడదవోలులో 8.6, కొవ్వూరులో 6.4, దేవరపల్లిలో 5.8, గోకవరం మండలంలో 3.8 మీల్లీమీటర్ల చొప్పున వర్షం కురిసినట్లు గణాంక అధికారులు తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - తాళ్లపూడి

కళ్ల పరీక్షలు చేయించుకుంటున్న ఎంఎల్ఎ

మండలంలోని తాడిపూడి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ వైద్య సేవ ద్వారా సేవలు అందిస్తోందని అన్నారు. ఈ పథకంలో లేని వైద్య సేవలు అందించేందుకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. అనంతరం కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారిలో అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు నామ కొండబాబు, ఎఎంసి ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, టిడిపి నాయకులు సిద్ధ దుర్గారావు, సొసైటీ కార్యదర్శి బి.రామచంద్రం వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **MADDALA SHRESTA,** D/o. Maddala Immaniel, D.No. 14-144/A, Kotta Colony, Seethanagaram, Undeswarapuram, E.G. District, A.P., Pin: 533293, I have changed my name from **MADDALA SMILY** (Old Name) to **MADDALA SHRESTA** (New Name). Hence forth Iam being called **MADDALA SHRESTA,** D/o. Maddala Immaniel, for all purpose.

CHANGE OF NAME

I, **GANTA LAKSHMI (New Name)** W/o. Gangadhar Previously called GANTA LAXMI KUMARI (Old Name), R/o.3-50/1, Battelanka Village Malkipuram Mandal, Dr Ambedkar Konaseema District. AP. Pin 533254. Now changed my name **from GANTA LAXMI KUMARI (Old Name) to GANTA LAKSHMI (New Name)** hence forth I will be Called as **GANTA LAKSHMI (New name)** for all purpose.

Change of Name & Date of Birth

I, Akbar Basha Shiek, S/o. Subedar Shiek, Resident of D.No.5-29, Near Water Tank, Samisragudem Village, Nidadavole, Nidadavole Mandal, E.G. District, hereby inform that in my **Passport No.K2207113,** my name and Date of Birth are wrongly mentioned in my passport i.e. **Shaik Akbar Basha (Old Name) & Date Birth** is **10-06-1977 (Wrong Date of Birth)** instead of **Akbar Basha Shiek (New Name). & Date of Birth 27-07-1984 (Correct Date of Birth)** Therefore, from today onwards, please use the correct name of my name as **Akbar Basha Shiek (New Name)** for all further purposes.

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION, AMALAPURAM
HMOP No 206 of 2023

Between:
Palepu Darma Rao ...*Petitioner*
Vs
Palepu Kanaka Maha Lakshmi, W/o. Darmarao, D/o. Ardhani Rama Krishna, D No 3-56/2, Near Sai Baba Temple, Pallam, Katrenikona Mandal ...*Respondent*

The above named petitioner has instituted a petition U/Sec 13 (ia) and (ib) of Hindu Marriage Act against you and the same stands posted to **05-11-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court **at 10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

//by the orders of the Hon'ble court)
DVVS MURTHY, Advocate
Amalapuram Amalpuram
Dt 12-10-2025 Cell: 98483 44577

In the Court of the Junior Civil Judge Anaparthi
O.S.No.37/2025

Between:-
Canara Bank, Anaparthi Branch, Anaparthi, Rep.by its Branch Manager & its Authorized Officer. **...Plaintiff**
And
Seeli Sundaramma(died)and Others **...Defendants**
D4. Seeli Kishore, S/o.(late) Seeli Sundaramma, Business, R/o. D.No.5-86, Ambedkar Nagar, Yeditha, E.G.Dist.

పై నెంబరు దావాలో 1వప్రతివాది Seeli Sundaramma చనిపోయినందున ఆమె వారసులైన 4వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మిహాజరు నిమిత్తం **ది.30-10-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేగుళ్ళ వెంకటరమణమూర్తి
అడ్వకేట్,కాకినాడ
సెల్.9866033899

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP30/2025 in OS.116/2020

Between:-
Pusarapu Leela Veera Venkata Krishna Prasad, S/o. Venkateswara Rao, Hindu, Male, 42 years Private Employee, D.No.2-11-64, Nidadavole, E.G.Dist. **...D.Hr**
And
1) Penugonda Vijayalakshmi and Others. **...J.Drs**
To.
3) Penugonda Nagamani, W/o.Late Suresh, Hindu, Female, 34 years, House Wife,D.No. 9-1-81, Main Road, Kovvur, E.G.Dist.
4) Penugonda Murali Krishna, S/o. Late. Suresh, Hindu, Male 12 years, D.No. 9-1-81, Main Road, Kovvur
5) Penugonda Jagadeeswari, D/o. Suresh, Hindu, Female, 10 yeas, D.No.9-1-81, Main Road, Kovvur, E.G.Dist. J.Drs 4 & 5 are being Minors represented by their natural Guardian and mother i.e.,3rd JDr Penugonda Nagamani.J, Drs

ఈ నెంబరు వారెంటు గ్రంథంలో ఆర్డర్ 21రూల్ 46 సి.పి.సి ప్రకారం నోటీసులు 3 టు 5 జెడిఆర్‌లకు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా అమలు జరుగనందున సబ్‌సిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలుకు కోర్టు వారి వల్ల ఉత్తర్వులు కాబడి **ది.29-10-2025**వ తేదీన ఉదయం **గం.10.30 ని॥లకు** 3టు5 జెడిఆర్‌లు హాజరు నిమిత్తం వాయిదా వేయడమైనది. కావున సదర్లు 3 టు 5 జెడిఆర్‌లు పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

టి.యన్.వి.సూర్యప్రకాష్
డి.హెచ్.ఆర్ తరపున అడ్వకేట్

IN THE COURT OF THE III ADDL. DISTRICT & SESSIONS JUDGE, KAKINADA
O.S.No.104/2016

Between:
Kanumuri Siva Gopal and others ...Plaintiff
and
Nalam Kameswara Rao & others ...Defendants
To: Defendants:
17) Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business, D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.
20) Yenduri Durga, W/o. Hanumantha Prasad Nageswar, C/o. Nalam Viswanadham, S/o. Late Ramakrishna, Business D.No.70-3-50, Venkateswara Dal & General Merchants, Friends Colony, Ramanayyapeta, Kakinada.

పై నెంబరు దావాలో 17వ మరియు 20వ ప్రతివాదులు అయిన మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.**29-10-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
భద్రిరాజు సుబ్బారావు
అడ్వకేటు, కాకినాడ, సెల్: 9390209021

మహారాజశ్రీ గౌరవ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
E.P. NO.31/2019, O.S. NO.44/2015

Between:-
శ్రీ శ్రీరామచంద్రమూర్తి స్వామి వారి దేవస్థానం, కాకినాడ, By it's Founder Family Member ...DHR
And
తోట ఆదినారాయణ, S/o సూర్యనారాయణ ,హిందూ, వ్యవసాయ & వ్యాపారం, అయినవిల్లి, అయినవిల్లి మండలం, డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా **...Jdr**

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ ప్రకారం Dhr/వాదికి ఇందలి Jdr/ప్రతివాది వలన రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు Jdr/ప్రతివాది స్వాధీన హక్కు భక్తములలో ఉన్న ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టు వారి ఎదుట **ది.07-11-2025**వ తేదీన ఉదయం **గం॥10.30ని॥ల** లగాయితు వేలం వేయబడును. కావున పాటదారులు 1/4 వ వంతు ధరావత్తు సొమ్ముతో హాజరై వేలం పాడుకొనవచ్చును. ఇంకనూ అవసరమైన సమాచారమునకు Dhr అడ్వకేట్ ను గాని శ్రీ కోర్టు వారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం

ఇది వరలో తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుత డా.బి.ఆర్.ఎ. కోనసీమ జిల్లా ,అయినవిల్లి మండలం, అయినవిల్లి గ్రామ పంచాయతీకి చెందిన జి. పల్లం RS.No.382/1 లో పూరా Ac.2-31 సెంట్లలో Ac.1-10 1/2 సెంట్లుకు హద్దులు:
తూర్పు: పంట బోది, **దక్షిణం:** పంట బోది
పడమర: పంట బోది, **ఉత్తరం:** శ్రీ శ్రీ రామ చంద్ర మూర్తి స్వామి వారి దేవస్థానం భూమి, ఇందలి రివాజు పంట నీరు నీటి మార్గములు సర్వం సహా
DHR Value: 2,21,000/-
Aimin Value:

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కళా వెంకట్రావు
Dhr తరుపు అడ్వకేటు
అమలాపురం,సెల్ :9440147955

NOTICE
IN THE HIGH COURT OF ANDHRA PRADESH : AMARAVATHI
C.R.P. 375 OF 2025

Between:
K.Nirmala Rao and Others ...Petitioners
and
Sanku Vijaya Kumar and Others ...Respondents
R1) Sanku Vijaya Kumar,
S/o. Govinda Rajulu, aged 48 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R2) Sanku Lakshmi Sulochana,
W/o. Vijaya Kumar, aged 44 years, D.No.44-7-5, Mallipudi Vari Street, Jagannaikpur, Kakinada.
R5) Pulipati Prasad,
S/o. Srirama Murthy, aged 39 years, D.No.17-5-3, Sappa vari veedhi, Seethampeta, Rajahmundry.

In the above matter the Hon'ble High Court of A.P. pleased to order notice on **26-9-2025** to you for appearance either personally or through Advocate after two weeks from the said order. Otherwise the matter will be disposed off in your absence.

M.BALANAGA SRINIVAS,
Advocate
High Court of Andhra Pradesh, Amaravathi